జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 06 అక్టోబర్ 2026 పేజీలు:14





## ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలి

**నల్లగొండ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెరమల్ గోల్డ్ లోన్స్ (ఫైనాన్స్) సంస్థను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.

వివరాలు 2లో

# పదేళ్లు పార్టీని మోసిన భుజాలకే... ఇప్పుడు భారమయ్యారా..?

- కష్టకాలంలో కాంగ్రెస్ కు కవచం.. అధికారం వచ్చాక ఎందుకు దూరం?
- బీసీ నేతకు ఇదేనా గౌరవం?
- చెవిటి వెంకన్న యాదవ్ విషయంలో కాంగ్రెస్ క్యాడర్లో రగులుతున్న సంతృప్తి... బీసీ నాయకత్వానికి ప్రాధాన్యతపై ప్రశ్నలు
- అధికారంలోకి రాగానే చెవిటి వెంకన్న యాదవ్ కు దూరం.. భగ్గుమంటున్న కాంగ్రెస్ శ్రేణులు!



**తుంగతుర్తి, అక్టోబర్ 5(ప్రజా జ్యోతి):**

కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసిన నాయకుడికి.. అధికారం వచ్చిన తర్వాత పార్టీలో చోటు లేకుండా పోయిందా? పదేళ్ల పాటు డీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపించిన సీనియర్ బీసీ నేత సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ విషయంలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై క్షేత్రస్థాయి కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

మిగతా 2 లో..



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ సైనికులు కృషి చేయాలి

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

- సర్వోత్తమ్ రెడ్డి తో కలిసి విస్తృతస్థాయి సమావేశం

2 లో

# వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన

- ఆధునిక సాంకేతికతతో అధిక దిగుబడులు సాధించాలి

- రైతులకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచన



**నల్లగొండ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్: వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు.

మిగతా 2 లో..

# పదేళ్లు పార్టీని మోసిన భుజాలకే... ఇప్పుడు భారమయ్యారా..?

మొదటిపేజీ తరువాయి

పార్టీ అధికారంలో లేని సమయంలో కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిని ఇప్పుడు కీలక రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచడం పై కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీస్తోంది.

### కష్టకాలంలో ముందుండి.. అధికారం రాగానే వెనక్కి?

కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదురైన సమయంలో దాదాపు పదేళ్ల పాటు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన వెంకన్న యాదవ్.. పార్టీని జిల్లాలో సజీవంగా ఉంచేందుకు క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేశారని ఆయన అనుచరులు గుర్తుచేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు, ఆందోళనలు, పోరాటాల్లో ముందుండి పనిచేసిన నాయకుడికి ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో తగిన ప్రాధాన్యత ఎందుకు దక్కడం లేదని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.పదవులు శాశ్వతం కావని.. కానీ పార్టీ కోసం చేసిన సేవలను విస్మరించకూడదని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. డీసీసీ అధ్యక్ష పదవి మారిపోయినంత మాత్రాన సీనియర్ నాయకుడి రాజకీయ ప్రాధాన్యత తగ్గిపోవాలా? పార్టీ కష్టకాలంలో నిలిచిన నాయకులను అధికారంలోకి వచ్చిన తర్వాత పక్కనపెడితే భవిష్యత్‌లో కార్యకర్తలకు ఎలాంటి సందేశం వెళ్తుందని ప్రశ్నిస్తున్నారు.

### బీసీ నేతకు రాజకీయ ప్రాధాన్యత ఎక్కడ?

వెంకన్న యాదవ్ ను పక్కన పెట్టడంపై బీసీ వర్గాల్లోనూ చర్చ జరుగుతోందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం, బలహీన వర్గాల ప్రాతినిధ్యం గురించి మాట్లాడుతున్నప్పుడు.. పార్టీ కోసం సుదీర్ఘకాలం పనిచేసిన బీసీ నాయకత్వానికి తగిన గౌరవం, ప్రాధాన్యత దక్కాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.అధినాయకులను కలవడమే రాజకీయమా? కష్టకాలంలో కార్యకర్తలతో కలిసి నడవడం రాజకీయ బలం కాదా?" అని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఒక సీనియర్ నాయకుడు తన కుటుంబ కార్యక్రమాలను నిర్వహించుకోవడం కూడా రాజకీయంగా తప్పుగా చూడాలా? పార్టీ కోసం పనిచేసిన నాయకుడి వ్యక్తిగత, సామాజిక కార్యక్రమాలను కూడా రాజకీయ సమీకరణాలతో ముడిపెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

### పాత కేడర్‌ను విస్మరిస్తే పార్టీకి నష్టమే!

అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంలో తప్పులేదని.. అయితే ఏళ్ల తరబడి పార్టీ జెండాను మోసిన పాత నాయకులు, కార్యకర్తలను విస్మరించడం మాత్రం పార్టీ భవిష్యత్‌కు నష్టం కలిగించే పరిణామమని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. అధికారం ఉన్నప్పుడు వెంట నడిచేవారు చాలామంది ఉంటారని.. అధికారం లేని సమయంలో పార్టీ కోసం నిలబడిన వారిని గుర్తించడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు.

### గ్రూపు రాజకీయాలకు చెక్ పడేదెప్పుడు?

సూర్యాపేట కాంగ్రెస్ లో అంతర్గత రాజకీయాలు, వర్గ సమీకరణాలు, నాయకుల మధ్య దూరాలు పార్టీ కేడర్ లో చర్చనీయాంశంగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీనియర్ నాయకుల సేవలకు గుర్తింపు ఇవ్వకుండా రాజకీయ సమీకరణాలకే ప్రాధాన్యత ఇస్తే క్షేత్రస్థాయిలో పార్టీకి ఇబ్బందులు తప్పవని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

### అధిష్ఠానం జోక్యం చేసుకోవాలని డిమాండ్

దాదాపు పదేళ్ల పాటు జిల్లా కాంగ్రెస్ కు నాయకత్వం వహించిన చెవిటి వెంకన్న యాదవ్ విషయంలో నెలకొన్న అసంతృప్తి పై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి. సీనియర్ నాయకులకు సముచిత గౌరవం, బీసీ నాయకత్వానికి తగిన ప్రాధాన్యత, పాత కేడర్‌కు రాజకీయ భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కష్టకాలంలో పార్టీని మోసిన భుజాలను.. అధికారం వచ్చాక మరచిపోతే, ఆ భుజాలపై మళ్లీ పార్టీ జెండా ఎవరు మోస్తారు?సూర్యాపేట కాంగ్రెస్ లో ప్రస్తుతం వినిపిస్తున్న ఈ ప్రశ్నకు పార్టీ నాయకత్వం ఇచ్చే సమాధానంపైనే భవిష్యత్ రాజకీయ పరిణామాలు ఆధారపడి ఉంటాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ సైనికులు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి ):**

నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ సైనికుడు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )కోరారు. ప్రచారంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ కు వచ్చిన సర్వోత్తమ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు...ఈ సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలు, పట్టభద్రుల ఓటు నమోదు మరియు ఓటర్లను చైతన్యపరిచే అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడిని సంప్రదించి, ఓటు హక్కు ఉన్న వారందరూ తమ ఓటును నమోదు చేసుకునేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. సర్వోత్తమ్ రెడ్డి విజయానికి సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి సర్వోత్తమ్ రెడ్డి గెలుపుకు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజ్జం సాయి, పలు మండలాల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన

మొదటిపేజీ తరువాయి



సోమవారం నకిరేకల్‌లోని కమలా గార్డెన్‌లో నకిరేకల్ డివిజన్ ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణలో ఆధునిక పద్ధతులు, ఉద్యాన పంటల సాగు, పశుపోషణ, నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ, ప్రకృతి వ్యవసాయం, నూనెగింజల సాగు, అధిక దిగుబడినిచ్చే వంగడాలు, సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆర్‌పీఎల్ (పూర్వ అభ్యసన గుర్తింపు) ద్వారా నైపుణ్యాభివృద్ధి అంశాలను వివరించారు.కంపసాగర్ శాస్త్రవేత్త బి. అనిల్ కుమార్ రైతులకు పలు వ్యవసాయ సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ రైతులకు మార్గదర్శనం చేశారు. నాబార్డ్ డీడీఎం ఎం. వినయ్ కుమార్ రైతులకు ఉపయోగకరమైన ప్రభుత్వ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీ అవకాశాలను వివరించారు.కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ కంచర్ల మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సహాయ వ్యవసాయ సంచాలకులు టి. విజయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, పశువైద్యాధికారి ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఉద్యానాధికారి ప్రవీణ్, వ్యవసాయ శాఖ అధికారులు, ఆత్మ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడంతో పాటు తక్కువ వడ్డీకి రుణాలు అందించి సంస్థ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు..
# బీఆర్ఎస్ గెలుపునకు తొలి అడుగు!

### - నవంబర్ 6 లోపు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి:
### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు
### - తుంగతుర్తి నుంచే బీఆర్ఎస్ ఓటర్ల నమోదు కార్యాచరణకు శ్రీకారం

**తుంగతుర్తి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తుంగతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటర్ల నమోదు హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రావు మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 31, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అర్హులని తెలిపారు. ఓటర్ల నమోదు కోసం నవంబర్ 6 చివరి తేదీ కావడంతో సమయం తక్కువగా ఉందని, పార్టీ శ్రేణులు వేగంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల వారీగా పార్టీ ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లు పట్టభద్రులను సమీకరించి వారి ఓట్లను నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటర్ల నమోదులో తుంగతుర్తి మండలం రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌లు సేకరించిన పట్టభద్రుల ఓటు దరఖాస్తులను తుంగతుర్తిలోని




గునిగంటి సంతోష్ ఇంటర్నెట్ షాప్‌లో ఆన్‌లైన్ చేయించాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా నమోదు కాకుండా మిగలకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం తూర్పు గూడెం గ్రామ వాస్తవ్యుడు గుండగాని క్రాంతి కుమార్ ఏర్పాటు చేసుకున్న పెయింటింగ్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ



తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, తునికి సాయిలు, గుడిపాటి వీరయ్య, మల్యాల రాములు, గునిగంటి యాదగిరి, పూర్ణనాయక్, గోపగాని రమేష్, ఉప్పుల నాగమల్లు, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 191 మంది లబ్ధిదారులకు రూ.85.30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్లగొండ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.85 లక్షల 30 వేల 500 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పసల ఫౌండేషన్ చైర్మన్ అర్జున్ పుట్టినరోజు వేడుకలు

**ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పసల ఫౌండేషన్ చైర్మన్ మాదాను అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఫౌండేషన్ ఆఫీస్ ఆలేరు నందు ఆలేరు రీజినల్ హెడ్ పసల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల






హెడ్స్ చిన్న బత్తిని వినయ్ కుమార్, పసల సందీప్, గణేష్ జాన్సన్ పృధ్వి రాజు అర్జున్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
మంగళవారం 06 అక్టోబర్ 2026

# 804 సర్వే నెంబర్ బహార్పేట దళితుల శ్మశాన వాటిక లో బోర్డులు నటాలీ

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

బహార్పేట 26 వ వార్డులో సర్వేనెంబర్ 804 దళితుల స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ గారు మాట్లాడుతూ గతంలో తాసిల్దార్ గారికి కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది అని తహసిల్దారు గారు సర్వేర్ని పంపించి సర్వే చేయమని చెప్పడం జరిగిందని సర్వే చేసి కబ్జా కు గురైనటువంటి జాగాలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ఈ స్థలం దళితుల స్మశాన వాటిక భూమి అని బోర్డులు నాటాలని అక్రమ నిర్మాణాలను చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.తహసిల్దారు గారికి సిపిఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య,బందెల ఎల్లయ్య, వనం రాజు,పట్టణ కమిటీ సభ్యులు దండు గిరి,దండు అమరేందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కుక్కడం గ్రామ శివారులో గుర్తు తెలియని మృతదేహం

**మాడ్గులపల్లి//నల్గొండ//అక్టోబర్ 5:(ప్రజాజ్యోతి):-**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ శివారులో కబ్రస్థాన్ సమీపంలో గుర్తుతెలియని మృతుదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో కుళ్లిపోయి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి వివరాలు అతడు ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి అనే సమాచారం ప్రస్తుతానికి తెలియరాలేదు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. మృతదేహం గుర్తింపు మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి - టీఎస్‌యూటీఎఫ్

**నల్లగొండ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**





శాలిగౌరారం మండల నూతన అధ్యక్షుడు రాగి రాకేష్‌కుమార్ నకిరేకల్: ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ శాలిగౌరారం మండల నూతన అధ్యక్షుడు రాగి రాకేష్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి నకిరేకల్‌లో నిర్వహించిన ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ శాలిగౌరారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల వెంకటేశం, పరిశీలకుడిగా జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న వ్యవహరించారు.ఈ సందర్భంగా రాగి రాకేష్‌కుమార్ మాట్లాడుతూ జి.ఓ. నెం.25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. ఉపాధ్యాయులపై పెరుగుతున్న బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించి పూర్తిస్థాయిలో బోధనా కార్యక్రమాలకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల విలీనాలు, కుదింపుల వల్ల గ్రామీణ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు.ఉపాధ్యాయుల సమస్యలను కేవలం వ్యక్తిగత సమస్యలుగా కాకుండా విద్యారంగ సమస్యలుగా ప్రభుత్వం గుర్తించాలని రాకేష్‌కుమార్ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో పనిచేస్తూ ఉపాధ్యాయుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణకు నూతన కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. శాలిగౌరారం మండలంలో టీఎస్‌యూటీఎఫ్‌ను మరింత బలోపేతం చేసి ఉపాధ్యాయులను సంఘటితం చేస్తామని తెలిపారు.

# కొలనుపాక చెరువులకు తపాస్పల్లి ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని వినతి

**ఆలేరు అక్టోబర్ 5(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని పిన్న చెరువు, అయ్యోరు చెరువు, కొచ్చెరువులను తపాస్పల్లి ప్రాజెక్టు ద్వారా నీటితో నింపి రైతులకు, గ్రామ ప్రజలకు నీటి కొరతను తీర్చాలని కోరుతూ ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు.సర్పంచ్ బెదిరబోయిన యాకమ్మ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చెరువులు నీటితో నిండితే ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బైరీ కాలేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# హాస్పటల్ కు బయలుదేరిన పేషంట్స్

**ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో శనివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం లో పేషంట్లను మెడిసిటీ హాస్పిటల్ కు తీసుకువెళ్లే క్రమంలో కొల్లూరు గ్రామం నుండి ప్రైవేటు బస్సు ద్వారా గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రామం నుండి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, నిర్వాహకులు మల్లేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# హోమియోపతి సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలి

### - బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మామిడాల బానుచందర్

ఆలేరు అక్టోబర్ 5(ప్రజా జ్యోతి)




ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంకొలనుపాక గ్రామంలో ప్రభుత్వ హోమియోపతి వైద్య శాల పరిశీలించి మాట్లాడుతూ హాస్పటల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవు అన్నారు పరిసర ప్రాంతాల్లో చెట్లను తొలగించి శుభ్రం చేయాలన్నారు. ఒక నర్సు అటెండర్ ప్రతిరోజు అందుబాటులో ఉండేలా నియ మించాలన్నారు. రోగులకు కనీస అవసరాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరికి "బీర్ల ఫౌండేషన్ 50వేల సాయం"

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):



రైలు పట్టాలపై సుమారు 400 గొర్రెలు మృతి చెంది తీవ్రంగా నష్టపోయిన భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బాలమోని కిష్టయ్య యాదవ్ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఘటనపై స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బాధిత కుటుంబాన్నికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న గొర్రెల కాపరి కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల అనితకు స్థానికులు, యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు గుండెబోయిన అయోధ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పాక జంగయ్య యాదవ్, సోము రమేష్ కురుమ, కొత్తపల్లి జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గొలనుకొండ ప్లాట్ లలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

### ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్

ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో కొత్త ప్లాట్ లలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్ సోమవారం ఆలేరు ప్రజావాణిలో వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు ఇప్పటికే ఆ స్థలంలో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. విద్యుత్ సౌకర్యం ఉంటే ప్లాట్ల లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణాలు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మొత్తం 196 లబ్ధిదారులు ఉండగా 10 గ్రాముల 30 గుంటల భూమిలో ప్లాట్లు చేయడం జరిగిందన్నారు. ఆ కాలనీకి ఒక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు.




# చదువుకున్న పాఠశాలపై చెరగని ప్రేమ...

### - విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన సీఐ

### - త్వరలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని హామీ

### - వెంకట్ రెడ్డి సేవలు అభినందనీయం హెచ్ఎం

హాలియా, అక్టోబర్5(ప్రజా జ్యోతి):



చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకుంటూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. హైదరాబాద్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కుందూరు వెంకట్‌రెడ్డి. అనుముల మండల పరిధిలోని యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన తన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. గతంలోనూ ఇదే పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు కబడ్డీ దుస్తులు,షూలను అందించిన ఆయన,ఈ ఏడాది కూడా క్రీడా దుస్తులను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లు,సామాజిక మాధ్యమాలు,గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. 1998-99 విద్యా సంవత్సరంలో తాను ఇదే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశానని గుర్తు చేసుకుంటూ, తన బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో త్వరలోనే కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగిరెడ్డి మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి అందిస్తున్న సేవలు అత్యంత అభినందనీయమని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్,చల్లా వెంకట్‌రెడ్డి,త్రిమూర్తి, వెంకటేశ్వరరావు,లక్ష్మయ్య, ప్రతాప్‌రెడ్డి,రహమాన్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

### - బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్



ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)

రానున్న పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు బుద్ధి చెప్పాలని పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో మోసపూరిత కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 4260 హామీలతో అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ ఎన్నిక ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివ ,కళ్యాణి, నాయకులు హరినాథ్ సెక్రెటరీ జనరల్ కుండీ సంపత్, రాములు ప్రశాంతు రవి రమణారెడ్డి నర్సింలు అంజన్ కుమార్ వంశీ మహేష్ హరికృష్ణ చంద్రశేఖర్ సత్తయ్య రాజు కృష్ణమూర్తి వెంకటేష్, ఫయాజు టింకు ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు వస్తే సహించేది లేదు

- కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లుల వరకు తూకంలో తేడా ఉండకూడదు..

ఎమ్మెల్యే మందుల సామేల్

- 9 మండలాల అధికారులతో సమీక్ష.. తేమశాతం, ఆన్‌లైన్ సేవలపై ప్రత్యేక దృష్టి

**తుంగతుర్తి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

వానకాలం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 9 మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏఓలు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, రైతుల సమస్యలు, తూకాలు, తేమశాతం, ఆన్‌లైన్ సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో సుమారు 1,22,898 ఎకరాల్లో వరి సాగు చేసిన నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు ప్రత్యేక బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు.

### కొనుగోలు కేంద్రంలో ఎంత తూకం వస్తే.. మిల్లులోనూ అదే తూకం రావాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని ఎంత తూకం వేస్తే, అదే తూకం మిల్లుల వద్ద కూడా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తూకాల్లో తేడాలు, రైతులకు నష్టం కలిగించే విధానాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదన్నారు. దీనిపై తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

### తేమశాతం పై ఏఓలదే బాధ్యత

ధాన్యం తేమశాతం విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు, నమోదు ప్రక్రియ, రైతుల వివరాల నమోదు తదితర అంశాల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ప్రైవేట్ సంస్థల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీఓ) పేరుతో పనిచేసే ప్రైవేట్




సంస్థల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అలాంటి సంస్థలకు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అనుమతులు ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

### నా దృష్టికి రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దు

తుంగతుర్తి నియోజకవర్గంలో తనకు సమాచారం లేకుండా ఎలాంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయవద్దని ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారులకు స్పష్టం చేశారు. రైతుల అవసరాలు, సాగు విస్తీర్ణం, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించిన అనంతరం అవసరమైన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి రైతుకు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు.

### యాసంగిలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి

యాసంగి సీజన్‌లో రైతులు నీటి లభ్యత, భూగర్భజలాలు, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో 9 మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యేకు వివరాలు అందించారు.

# గ్రామ కంఠ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ ల పై విచారణ జరిపించాలి

- కాంటెస్టెడ్ సర్పంచ్ శ్రీహరి

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి,మండల కే కేంద్రం లోని,రుస్తాపురం గ్రామం లో జరిగిన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. అట్టి గ్రామ సభకు గ్రామ సర్పంచ్,మరియు ఉప సర్పంచ్,హాజరు కాకపోవటం పై మరియు గ్రామ,కంఠం భూముల అక్రమణ రిజిస్ట్రేషన్ ల గురించి విచారణ జరిపించాలని,రుస్తాపూర్ గ్రామ కాంటెస్టేడ్ సర్పంచ్ కొండాపురం శ్రీహరి ఎంపిడిఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు గత 20సం రాల నుండి కారోబార్ గా రుస్తాపూర్ గ్రామ పంచాయతీ లొ విధులు నిర్వహిస్తున్న పి,లక్ష్మి నర్సయ్య ను రాజకీయ కారణం గా విధుల నుండి తొలగించారని దానితో అతడి నిరుపేద కుటుంబం రోడ్డున పడ్డదని ఆవేదన వ్యక్తం చేసారు.అలాగే గ్రామం లొ జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని కారోబార్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్ బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆదర్శ విద్యార్థి

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలకు చెందిన 9వ, తరగతి విద్యార్థి సాయి గణేష్ ఫుట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రంజిత సోమవారం తెలిపారు. అండర్ - 14 పాఠశాల క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన సాయి గణేష్ ను రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేశారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ సుశీల ప్రత్యేకంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి గణేష్, పిడి సుశీలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# భువనగిరి పట్టణ సీఐ గా వెంకటేశ్వర్లు

**భువనగిరి,అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణ సీఐ గా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నుండి బదిలీ పై వచ్చిన వెంకటేశ్వర్లు గతంలో జిల్లాలోని వలిగొండ లో పని చేశారు. ప్రస్తుతం భువనగిరి సీఐ రమేష్ కుమార్ హైదరాబాద్ కు బదిలీ పై వెళ్ళారు. సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసులకు ప్రజలు, మీడియా మిత్రులు సహకరించాలని కోరారు. జిల్లాలో డ్రగ్స్ అమ్మకాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



# ఓట్ల దొంగలు.. సీట్ల దొంగలు.. దేవాలయాల దొంగలు దేశాన్ని ఏలుతున్నారు!

- దళితులు నడిచిన నేలపై పసుపు నీళ్లు చల్లించిన నీచ చరిత్ర బిఆర్ఎస్
- వ్యక్తిగత రాజకీయాలకు స్వస్తి పలికి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే మందుల సామెల్ పిలుపు



**తుంగతుర్తి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పిలుపునిచ్చారు వ్యక్తిగత రాజకీయ వ్యవహారాలను పక్కనపెట్టి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఎన్నికల కార్యక్రమం పూర్తిస్థాయిలో కొనసాగుతున్న నేపథ్యంలో మండల అధ్యక్షులు మరింత చురుగ్గా వ్యవహరించి పట్టభద్రుల ఓటర్లను కాంగ్రెస్ వైపు సమీకరించాలని ఆదేశించారు.తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సామెల్ మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

### ‘ఓట్ల దొంగలు.. సీట్ల దొంగలు.. దేవాలయాల దొంగలు’

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే సామెల్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ముందుండాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం దేశ రక్షణలో ఎప్పుడూ ముందువరుసలో నిలిచిందని, ప్రజలకు పని భద్రత కల్పించేందుకు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం పేరు మార్చి ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు.

### ప్రాజెక్టులు.. కాలువలు తెచ్చింది కాంగ్రెస్‌నే

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమన్నారు. ప్రాజెక్టులు, ఎస్సారెస్పీ కాలువలు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలు, రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, ఇతర సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణంతో పాటు లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు వెల్లడించారు. ఇటీవల మద్దిరాల, చిల్పకుంట్ల గ్రామాల్లో డ్రా పద్ధతిలో పేదలకు ఇళ్లను కేటాయించినట్లు చెప్పారు.

### వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్‌దే

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంపై రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీ కులగణన చేపట్టిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. 40 ఏళ్లుగా సాగుతున్న వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా అండగా నిలిచిందని చెప్పారు.

### కేటీఆర్‌పై ఎమ్మెల్యే ప్రశ్నలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎమ్మెల్యే సామెల్ విమర్శలు చేశారు. తెలంగాణ మలిదశ కాలంలో అమెరికాలో ఉన్న కేటీఆర్‌కు హైదరాబాద్‌లో భారీ స్థాయి స్టార్ హోటళ్లు ఎలా వచ్చాయో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు.దళితులు నడిచిన నేలపై పసుపు నీళ్లు చల్లించిన ఘటనలతో బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న వైఖరి బయటపడిందని విమర్శించారు.

### గ్రామ కమిటీల ఏర్పాటుపై మండల అధ్యక్షులకు ఆదేశాలు

పార్టీలో పాత, కొత్త నాయకులను సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరితగతిన గ్రామ శాఖ అధ్యక్షులను నియమించి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయాలని తొమ్మిది మండలాల అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా త్వరలోనే పీఏసీఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ తో పాటు 8 మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పచ్చిపాల వెంకన్న యాదవ్, కట్ట మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, వెంకట బిక్షం, సుంకరి జనార్ధన్, నర్సిరెడ్డి, ధనుంజయ్, బాలరాజు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, తుంగతుర్తి గ్రంధాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బికోజి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి తో పాటు తొమ్మిది మండలాల, సర్పంచులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్, నాయుడు బ్రదర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బట్టలు, పెన్నులు,ఆహార పదార్థాల పంపిణీ




**దామరచర్ల , అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి):**

మండలంలోని తాళ్ల వీరప్పగూడెం లోని ప్రాథమిక పాఠశాలల్లో లైన్స్ క్లబ్ మరియు నాయుడు బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఒకటో తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు రెండు జతల బట్టలు మరియు పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్స్,అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్షుడు కూటాల రాంబాబు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది ఒక స్వచ్ఛంద సంస్థఅని, ఇది ప్రజల విరాళాలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు . ఉచిత కంటి ఆపరేషన్లు.పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . మురహరిమాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రతి పాఠశాలలో అందించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ ఏచూరి భాగ్యలక్ష్మి, డీసీ ఏచూరి మురారి,జోనల్ చైర్మన్ బి.ఎం నాయుడు,బి ఆర్ ఎస్ నాయకుడు బి. శ్రీనివాస నాయుడు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణ బాయ్, ఉపాధ్యాయలు స్కైలాబ్,వెంకటేశ్వర్లు, మాలన్,బిశ్రీనివాసరావు రాము,మధుసూదన్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో మెరిసిన ఆలేరు చిన్నారి గాండ్ల రియా

ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)

ఆలేరు పట్టణానికి చెందిన గాండ్ల శ్రీధర్ రేవతి దంపతుల కుమార్తె గాండ్ల రియా (అక్కి) ఢిల్లీలో జరిగిన మెగా ఇంటర్-స్కూల్ పోటీలలో ఇండియన్ ఫోక్ కల్చరల్ మిక్సింగ్ సాంగ్కు అద్భుతమైన సోలో ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆకట్టుకుంది.భారతీయ జానపద కళలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తన ప్రతిభను చాటిన రియా అక్కి ప్రదర్శనకు ప్రశంసలు లభించాయి. చిన్న వయసులోనే తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గాండ్ల రియా (అక్కి)కు ఆలేరు ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు.




# ఆస్పత్రి ఖర్చులకోసం 50,000 ఆర్థిక సహాయం.

ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)

నాగార్జున గురుకుల పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి మిర్యాలగూడ పట్టణానికి చెందిన గురుకుల విద్యార్థి ఆవుల నరేందర్ ప్రమాదవశత్తు కిందపడిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఎల్బీనగర్ లోని వెల్ నాక్స్ రియాబిలిటేషన్ సెంటర్లో చికిత్స పొందుతున్న విషయం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆస్పత్రికి వెళ్లి నరేందర్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్యులను అడిగి చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసు కున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నరేందర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణమే 50వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. నరేందర్ కు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు కొనసాగిస్తామన్నారు.



# వ్యవసాయానికి 18 గంటల విద్యుత్ ఇవ్వాలి సకాలంలో యూరియా అందించాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి

మిర్యాలగూడ,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):

రాష్ట్రంలో బోర్లు, బోరు బావుల కింద ఖరీఫ్ సీజన్లో వేసిన వరి పైర్లు కరెంటు అందక ఎండిపోతున్నాయని ప్రభుత్వం ఆ పంటలను కాపాడేందుకు నిరంతరంగా 18 గంటల విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా,ఎరువులను అందించాలని దానికి సంబంధించిన యాప్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ అయిపోయినందువల్ల యూరియా అవసరం లేదని ప్రభుత్వం భావించి నందు వల్లే యూరియా యాప్ పనిచేయటం లేవని వెంటనే యాప్ ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతులు ఎకరానికి 30 నుండి 40 వేలరూపా యలు పెట్టుబడితో ఖరీఫ్ లో వరి సేద్యం చేస్తున్నారని అది పొట్ట దశకు చేరుకున్నదని ఈ సమయంలో నీరు అవసరం ఉంటుందన్నారు. అందుకే ప్రభుత్వం నిరంతరం కరెంటు ఇచ్చి రైతుల్ని రక్షించాలని కోరారు. ప్రభుత్వం పేరుకు మాత్రమే 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం తప్ప వాస్తవానికి 12 గంటలు కూడా రావడంలేదని ఇది వాస్తవమైన విషయమని తెలిపారు. అరకొరగా ఇచ్చే కరెంటుతో మొదటి మడికే నీళ్ళు అందుతున్నాయని మిగిలిన పొలం అంతా ఎండిపోతుందన్నారు. చివరిదశలో నిరంతరంగా కనీసం 18 గంటలైన విద్యుత్ ఇస్తే రైతులు కొంతలో



కొంతైనా అప్పుల బారి నుండిబయటపడతారని సూచించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల బావుల్లో నీరు లేకపోయినా ఉన్న బావుల కింద సేద్యమయ్యే పంటలకు విద్యుత్ సరఫరా ఆటంకంగా తయారైందని అందుకే ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేసి రైతుల్ని కాపాడాలన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యాంలో 537.9 అడుగుల వరకు నీరు ఉన్నందువల్ల ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలను నింపాలన్నారు. అదేవిధంగా తాగునీటి అవసరాలను తీర్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.రవినాయక్, వినోద్ నాయక్,సిపిఎం పట్టణ కార్యదర్శి భావండ్ల పాండు, నాయకులు రామ్మూర్తి, టాప్రా నాయకులు నూకల జగదీష్ చంద్ర పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

మాడ్గులపల్లి అక్టోబర్ 5:(ప్రజాజ్యోతి)

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల కేంద్రములో వాల్ రైటింగ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భవించి నేటికి 90 సంవత్సరాలు అవుతున్నదన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ రైతు జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 లలో జరుగుతున్నాయన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారని తెలిపారు. ఈ సభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్స్లలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయరంగంపై అవగాహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారు. ఇటీవల అమెరికా – భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్రాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నది. దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించింది. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా



రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా, నేటికి రుణ మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నాము. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్బిసి సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడ్ ప్రాంతాలకు సాగునీరందించాలని, మూసీ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఆధునీకరణ కోసం పలు రకాల ఆందోళనలను చేయడం జరుగుతుంది. మూసీనదిపై చెక్డ్యామ్ల నిర్మాణం చేపట్టి కరువు కాటకాలలో నీటి నిల్వలు పెంచటానికి ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి కృషి చేస్తున్నది. అంతే కాకుండా జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే చిన్న నీటి పథకాల పూర్తికి రైతుసంఘం పోరాడుతున్నది. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ఆధునీకరించి ప్రభుత్వమే నిర్వహించాలని వత్తిడి చేస్తున్నాము. సాగర్, మూసీ డ్యామ్లలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు సంఘం పోరాడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పతాని శ్రీను,ఎలిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సక్రమంగా నిర్వహించాలి - మద్దెపురం రాజు

**గుండాల , అక్టోబర్ 05(ప్రజా జ్యోతి) :**




ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునిపరిష్కరించేందుకుప్రభుత్వంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని సీపీఎంజిల్లాకమిటీసభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.సోమవారం గుండాలలో పత్రికా ప్రకటన విడుదల చేసి పాత్రికేయులతో మాట్లాడుతూ సోమవారం జరిగిన ప్రజావాణికి హాజరు కాని ఆర్ అండ్ బి,ఇరిగేషన్,ఫారెస్ట్ వివిధ శాఖలపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాలని యంపిడివో చండీరాణినికోరారు.అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనీ దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని,ప్రజావాణికి హాజరయ్యే ప్రతి అధికారికి స్పష్టమైన సమయపాలన,బాధ్యతాయుతమైన విధి నిర్వహణ ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల నుంచి స్వీకరించే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి,నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం ప్రజావాణి నిర్వహించినట్లు రికార్డుల్లో చూపించడం వల్ల ప్రయోజనం లేదని,ప్రజావాణి ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా మారాలి అని మద్దెపురం రాజు స్పష్టం చేశారు.

## మాండ్రలో ఘనంగా మద్దెలమ్మ (మరుద్వతి) అమ్మవారి మండల పూజ

**నార్కట్ పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

మండలంలోని మాండ్ర గ్రామంలో నెలవై ఉన్న పద్మాశాలీలకుల దేవత మద్దెలమ్మ (మరుద్వతి) అమ్మవారు ప్రతిష్ట చేసి మండలం (41వ రోజు) రోజులు కావడంతో పద్మా శాలీలు అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహాచార్యులు మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో కనుల పండువగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ మండప పూజ శాంతి హోమం పూర్ణాహుతి అమ్మవారికి పంచామృతఅభిషేకం నూతన పట్టుచీరలు వస్త్రాలు చామంతి గులాభి మందార జాజి సంపెంగ బంతి పూలతో అలంకరించి పూనకాలతో బోనాలు సమర్పించి జై మరుద్వతి జై భవాని అని జేజేలు పలికారు తరువాత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో ఆలయ భూమి ధాత నన్నూరి జశ్వత్ రెడ్డి పద్మా శాలికుల బంధావులు పాల్గొన్నారు



## ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత

**ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

పసలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 18 న యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో జరగబోయే యూత్ పెస్ట్ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తప్పకుండా హాజరు కావాలని సోమవారం వారి నివాసంలో ఫౌండేషన్ ఆర్గనైజర్ ప్రదీప్ ఆహ్వాన పత్రిక అందించి కోరారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా హాజరు అవుతానని హామీ ఇచ్చారు. వారి వెంబడి రాజా గోకుల్ శంకర్ విజయ్ మహిమ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**గుండాల, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)**

గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన పి. మాళవిక, ఆర్. నందు, ఇ. కావ్య శ్రీ లు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఆదివారం జరిగిన70వ జిల్లా స్థాయిలో వాలీ బాల్ స్కూల్ పెడరేషన్ గేమ్స్ ఉత్తమ ప్రతిభ కనబరచి, రాష్ట్రస్థాయికిఎంపికయ్యారు.ఈనెల 9,10,11 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారని ప్రిన్సిపాల్ రాము తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాము, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి. మహేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులని అభినందించారు.



# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**మిర్యాలగూడ,అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణ శివారు ఈదులగూడలో సోమవారం ప్రకృతి వ్యవసాయం జాతీయ మిషన్(ఎన్ఎంఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సోమవారం అవగాహన సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఎంఎఓ)ఎం.రుషేంద్రమని, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం తోపాటు రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి,సాగుఖర్చులను తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవాలన్నారు.జీవామృతం, బీజామృతం, వేప ఆధారిత కషాయాలు, మల్చింగ్ తదితర సహజ వ్యవసాయ పద్ధతులను అవలం బించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించు కోవచ్చని అధికారులు తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలనిసూచించారు. ప్రకృతి వ్యవసాయంపై ఎఇఓ రమేష్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, కృషి సఖి ముదిరెడ్డి సందీప, చల్ల నాగమ్మ,పద్మ, నాగిరెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## టీజేజేఏసీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము

**అనంతగిరి, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ) సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము నియమితులయ్యారు. ఈ మేరకు జేఏసీ రాష్ట్ర కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేసింది.టీజేజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని వెల్లడించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని గరిడేపల్లి రాముకు సూచించారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేస్తూ జేఏసీని మరింత బలోపేతం చేయాలని కోరారు.జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము నియమితులైన సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు, జర్నలిస్టులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## మెగా కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపనకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి.. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)**

మునగాల మండలం ఎస్.ఎం.పేటలో ఏర్పాటు చేయనున్న మెగా కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి ఈ నెల 6న శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక కృషితో చేపడుతున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎస్.ఎం.పేటలో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామం నుంచి కనీసం 20 బైకులతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నివాసం వద్దకు చేరుకోవాలని కోరారు.గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు సమన్వయంతో కార్యకర్తలను సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.



## నాగరాజు కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన లకుదారం నాగరాజు ఇటీవల మరణించగా సోమవారం అనుమాన యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసపాక స్వామి, ఉపాధ్యక్షులు మొత్కూరి మధు, కోశాధికారి మహేష్, గౌరవాధ్యక్షుడు కల్లపు ఎల్ల స్వామి, సభ్యులు శేఖర్, రాజు, ప్రవీణ్, క్రాంతి, భాస్కర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## మాండ్రలో ఘనంగా మద్దెలమ్మ (మరుద్వతి) అమ్మవారి మండల పూజ

**నార్కట్ పల్లి, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

మండలంలోని మాండ్ర గ్రామంలో నెలవై ఉన్న పద్మాశాలీలకుల దేవత మద్దెలమ్మ (మరుద్వతి) అమ్మవారు ప్రతిష్ట చేసి మండలం (41వ రోజు) రోజులు కావడంతో పద్మా శాలీలు అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహాచార్యులు మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో కనుల పండువగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గణపతి పూజ పుణ్యాహావచనం నవగ్రహ మండప పూజ శాంతి హోమం పూర్ణాహుతి అమ్మవారికి పంచామృతఅభిషేకం నూతన పట్టుచీరలు వస్త్రాలు చామంతి గులాభి మందార జాజి సంపెంగ బంతి పూలతో అలంకరించి పూనకాలతో బోనాలు సమర్పించి జై మరుద్వతి జై భవాని అని జేజేలు పలికారు తరువాత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో ఆలయ భూమి ధాత సన్నూరి జశ్వంత్ రెడ్డి పద్మా శాలికుల బంధావులు పాల్గొన్నారు.

# గ్రామసభలోనే దళిత మహిళపై దాడి - మాజీ సర్పంచ్ అమర్నాథ్ పరారీ

### - ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణ సాయం అందించాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చింత సైదులు మాదిగ

**నార్కట్ పల్లి , అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**

చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. నిండు గ్రామసభలో, గ్రామపంచాయతీ ఆవరణంలోనే ఓ దళిత మహిళపై మాజీ సర్పంచ్ దాడికి పాల్పడటం మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది.శుక్రవారం జరిగిన గ్రామసభలో గ్రామానికి చెందిన దళిత మహిళ గనిపల్లి మాధవిపై అదే గ్రామ మాజీ సర్పంచ్ కొప్పోలు అమర్నాథ్ గౌడ్ అసభ్య పదజాలంతో దూషిస్తూ, అందరి ముందే చేయి చేసుకున్నాడు. దీంతో గ్రామసభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది.ఈ ఘటనపై నల్గొండలోని అంబేద్కర్ భవన్ లో మాట్లాడుతూ టిఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చింత సైదులు మాదిగ తీవ్రంగా స్పందించారు. నిండు గ్రామసభలోనే దళిత మహిళపై దాడి చేయడం అమానుష చర్య అని మండిపడ్డారు.నిందితుడైన అమర్నాథ్ గౌడ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బుక్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చే తక్షణ ఆర్థిక సాయాన్ని వెంటనే రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాధితురాలికి అండగా నిలుస్తూ రేపు ఉదయం 10:30 గంటలకు చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి 20 మంది చొప్పున దళిత సోదరులు తరలివచ్చి బాధితురాలికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.బాధితురాలికి న్యాయం జరిగే వరకు టిఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.




## రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు విక్రయించాలి. - కోదాడ ఎ.డి. ఎ ప్రశాంతి

**మునగాల అక్టోబర్05 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో ప్రైవేట్ ఎరువుల, పురుగుమందుల డీలర్ల షాప్ లను, సహకార సంఘాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీమతి పి.ప్రశాంతి సందర్శించి స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్ లు, స్టాక్ లను తనిఖీ చేశారు.ప్రతిరోజు కొనుగోలు మరియు అమ్మకం కు సంబంధించిన బిల్లులను, రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, నాణ్యమైన పురుగు మందులను, ఎరువు లను రైతులకు అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా అన్ని వివరాలతో బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి రాజు డీలర్లు ప్రసాదు, రాజేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కోసం పోరాడిన నేత కాకా

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ గడ్డం వెంకటస్వామి

## (కాకా) 97వ, జయంతి సందర్భంగా ఘన నివాళులు





**మిర్యాలగూడ, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి):**

సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప నేత గడ్డం వెంకటస్వామి (కాకా) అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ కాంగ్రెస్ ప్రజానాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) గ 97వ, జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కాకా సేవలను స్మరించుకు న్నారు.కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ప్రజా సేవ పట్ల గడ్డంవెంకటస్వామి కి ఉన్న నిబద్ధత, సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కాకా కి ఘనంగా నివాళులు అర్పించారు.

# కమిషనర్ దివ్యకు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ సీఈవోల బృందం

## - నూతన అసోసియేషన్ సభ్యుల భేటీ..

**నల్గొండ అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి జిల్లా పరిషత్ సీఈవోలు, డిప్యూటీ సీఈవోల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అసోసియేషన్ సభ్యులు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యను ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ రవీందర్‌ను కూడా కలిశారు. ఈ విషయాన్ని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు.



# అందుబాటులో ఉండి సేవ చేస్తా...!

# ఎన్నికల నాటికి ప్రతి ఒక్కరిని కలుస్తా

## - ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి



**మిర్యాలగూడ, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి):**

అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని నల్గొండ- వరంగల్- ఖమ్మం ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ క్యాంప్



కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.140 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు.సూర్యాపేటలో 35 మంది కౌన్సిలర్లను,80 మంది సర్పంచులను గెలిపించిన చరిత్ర మా కుటుంబానిదేనన్నారు.రాబోయే ఎన్నికల నాటికి 36 నియోజకవర్గాలలో పర్యటించి ప్రతి ఒక్కరినీ నేరుగా కలుస్తానన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్త ఓటర్ల నమోదు అత్యంత కీలకమన్నారు.అధికారం కోసం కాదని,ప్రజల పట్ల బాధ్యత,అభిమానమే మా అసలైన వారసత్వమన్నారు.నాలుగు తరాలుగా తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవ చేస్తున్నామన్నారు.తాను ఓయూలో ఇంజనీరింగ్,విదేశాల్లో డ్యూయల్ మాస్టర్స్ చేసి, 'క్యాపిటల్ వన్'లో 10 ఏళ్లు పనిచేశానన్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి తన గెలుపుకు సహకరించాలని కోరారు.

# మోడల్ కాలేజ్ విద్యార్థుల మధ్య పరస్పర గొడవలు

## - గొడవలలో పాల్గొంటున్న కాలేజీకి సంబంధం లేని యువకులు.

## - గొడవలనునివారించేదెవరు ?

**గుండాల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) :**

గత సంవత్సర కాలంగా గుండాల మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థులు పరస్పర మనస్పర్థలతో గొడవలకు దిగుతున్నారు. ముఖ్యంగా కాలేజీ అయిపోయిన తర్వాత వారి సొంత గ్రూపు బయట వ్యక్తులను పిలిపించుకొని దాడులనునిర్వహిస్తున్నారు. వ్యక్తిగత కారణాలతో పరస్పరం గొడవలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థి దశలో చిన్నపాటి వివాదాలు పెద్ద సమస్యలుగా మారి చదువుతోపాటు వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కళాశాల యాజమాన్యం కళాశాల అయిపోయిందా, మాకేం సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి గొడవలు అవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటినుండి భౌతిక దాడులకు సిద్ధమవుతున్న విద్యార్థులను సరైన మార్గంలో మార్చకపోతే రేపటి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారి వారి జీవితాలను చిన్నాభిన్నం చేసేవారిగా ఇప్పుడున్న సమాజం తయారవుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కళాశాల యాజమాన్యం, పోలీస్ వ్యవస్థ ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, కళాశాల అయిపోయే సమయానికి పెట్రోలింగ్ నిర్వహించి గొడవలు, పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, ఈ సంఘటనను చూస్తున్న రోడ్డుపై వెళ్తున్న ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్యాన్సర్‌కు చెక్.. మన చేతుల్లోనే!

## – భయంతో కాదు.. అవగాహనతో పోరాడాలి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**

క్యాన్సర్.. ఈ ఒక్క మాట చాలు.. చాలామంది గుండెల్లో భయం పుట్టడానికి. క్యాన్సర్ అంటే ఇక జీవితం ముగిసినట్టేనని, చికిత్స సాధ్యం కాదని ఇప్పటికీ కొందరిలో అపోహలు ఉన్నాయి. కానీ వాస్తవం అందుకు భిన్నం. క్యాన్సర్‌ను ప్రతి సందర్భంలో పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా.. దాని ప్రమాదాన్ని తగ్గించుకోవడం, అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించడం, ప్రారంభ దశలో చికిత్స తీసుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది.ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. మారుతున్న జీవనశైలి, పొగాకు వినియోగం, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కొన్ని ఇన్ఫెక్షన్లు, వయస్సు, కుటుంబ చరిత్ర వంటి అనేక అంశాలు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే "క్యాన్సర్ వస్తే అంతే" అనే నిరాశ కన్నా.. "ముందే జాగ్రత్త పడితే ఏం చేయగలం?" అనే ఆలోచన అవసరం.

### పొగాకు.. కనిపించని శత్రువు

క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే ముఖ్యమైన కారణాల్లో పొగాకు వినియోగం ఒకటి. సిగరెట్, బీడీ మాత్రమే కాదు.. గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగలేని పొగాకు ఉత్పత్తులు కూడా ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తాయి. ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు తదితర ప్రాంతాల్లో క్యాన్సర్ ప్రమాదం పెరగవచ్చు."రోజుకు కొద్దిగా మాత్రమే", "ఎప్పటి నుంచో వాడుతున్నాం.. ఏమీ కాలేదు" అనే నిర్లక్ష్య ధోరణి ప్రమాదకరం. పొగాకు వినియోగాన్ని మానేయడం ద్వారా ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుంది. పొగాకు మానేయడానికి ఈ రోజే సరైన రోజు.

### మద్యం అప్రమత్తత అవసరం

మద్యపానం కూడా కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదంతో సంబంధం కలిగి ఉంటుంది. మద్యం, పొగాకు రెండూ కలిసి ఉన్నప్పుడు కొన్ని క్యాన్సర్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా మద్యపానాన్ని నివారించడం లేదా గణనీయంగా తగ్గించడం ముఖ్యమైన అడుగు.

### పళ్లెంలోనూ జాగ్రత్త ఉండాలి

మన ఆరోగ్యంపై మనం తీసుకునే ఆహారం ప్రభావం చూపుతుంది. కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు వంటి పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక కేలరీల ఆహారం, అధిక చక్కెర, ఉప్పు వంటి వాటిని పరిమితం చేయడం మంచిది.ఆహారం ఒక్కటే క్యాన్సర్‌కు కారణం అని చెప్పలేం. అదే విధంగా ఒక్క ఆహారం తింటే క్యాన్సర్ రాదు అనే ప్రచారాలను కూడా నమ్మకూడదు. సమతుల్య ఆహారం, సరైన బరువు, క్రమం తప్పని శారీరక చలనంఇవన్నీ కలిపి ఆరోగ్యకరమైన జీవనశైలిని ఏర్పరుస్తాయి.

### వ్యాయామం.. చిన్న అలవాటు, పెద్ద రక్షణ

రోజువారీ జీవితంలో శారీరక చలనం తగ్గిపోవడం మరో ఆందోళనకర అంశం. గంటల తరబడి కూర్చోవడం, నడక లేకపోవడం, అధిక బరువు పెరగడం వంటి అంశాలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.
వయస్సు, శారీరక సామర్థ్యాన్ని బట్టి క్రమం తప్పని నడక లేదా ఇతర శారీరక కార్యకలాపాలకు సమయం కేటాయించడం ఉపయోగకరం. ఆరోగ్యం కోసం కేటాయించే సమయం ఖర్చు కాదు.. పెట్టుబడి.

### శరీరం చెప్పే సంకేతాలను వినాలి

మన శరీరంలో వచ్చే ప్రతి మార్పూ క్యాన్సర్ అని కాదు. కానీ కొన్ని లక్షణాలు ఎక్కువకాలం కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.కారణం తెలియకుండా బరువు తగ్గడంశరీరంలో కొత్తగా కనిపించే లేదా తగ్గని గడ్డలు, వాపులుఎక్కువకాలం తగ్గని దగ్గుగొంతు బొంగురుపోవడం ఎక్కువకాలం కొనసాగడం మింగడంలో ఇబ్బందినయం కాని పుండ్లుఅసాధారణ రక్తస్రావంమలమూత్ర విసర్జనలో నిరంతర మార్పులు కారణం తెలియని దీర్ఘకాలిక నొప్పిచర్మంపై కొత్తగా ఏర్పడే లేదా మార్పు చెందుతున్న మచ్చలుఇలాంటి లక్షణాలు కనిపించినంత మాత్రాన క్యాన్సర్ అని నిర్ణయించకూడదు. కానీ అవి కొనసాగుతున్నప్పుడు "తర్వాత చూద్దాం" అంటూ వాయిదా వేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యం.ముందస్తు గుర్తింపు.. ప్రాణాలకు రక్షణక్యాన్సర్ విషయంలో "ఎప్పుడు గుర్తించాం?" అనేది అత్యంత కీలకమైన ప్రశ్న. కొన్ని రకాల క్యాన్సర్లకు అందుబాటులో ఉన్న స్క్రీనింగ్ పరీక్షలు లక్షణాలు కనిపించకముందే వ్యాధిని గుర్తించడంలో సహాయపడతాయి.మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వాటికి వయస్సు, ప్రమాద కారకాలను బట్టి వైద్యుల సలహాతో తగిన స్క్రీనింగ్ చేయించుకోవాలి. పురుషులు కూడా తమ వయస్సు, కుటుంబ చరిత్ర, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా అవసరమైన పరీక్షలపై వైద్యుల సలహా తీసుకోవాలి.స్క్రీనింగ్ అంటే ప్రతి ఒక్కరికీ అన్ని పరీక్షలు చేయించుకోవడం కాదు. ఎవరికీ, ఏ వయస్సులో, ఏ పరీక్ష అవసరమో వైద్య నిపుణుడి సలహాతో నిర్ణయించుకోవాలి.కుటుంబ చరిత్ర ఉంటే మరింత జాగ్రత్త కుటుంబంలో కొందరు వ్యక్తులకు కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చిన చరిత్ర ఉంటే వైద్యుడికి ఆ విషయాన్ని తప్పనిసరిగా తెలియజేయాలి. కొన్ని సందర్భాల్లో కుటుంబ చరిత్ర ఆధారంగా వ్యక్తికి ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. అటువంటి వారికి వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణ లేదా పరీక్షలను సూచించవచ్చు.అందుకే కుటుంబంలో జరిగిన తీవ్రమైన వ్యాధుల చరిత్రను దాచకుండా వైద్యులతో పంచుకోవడం మంచిది.మహిళలు ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలిమహిళల్లో కనిపించే కొన్ని క్యాన్సర్ల విషయంలో అవగాహన, స్క్రీనింగ్, ముందస్తు వైద్య సలహా ఎంతో కీలకం. రొమ్ములో కొత్తగా గడ్డ, ఆకారం లేదా చర్మంలో మార్పు, అసాధారణ స్రావం వంటి మార్పులను నిర్లక్ష్యం చేయకూడదు.అదేవిధంగా అసాధారణ యోని రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్‌పై వైద్యుల సలహా తీసుకోవాలి.

### పిల్లలకు కూడా అవగాహన కల్పించాలి

క్యాన్సర్ నివారణలో కుటుంబం, పాఠశాల స్థాయి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం అవసరం. పిల్లలకు పొగాకు, మద్యం వంటి హానికర పదార్థాల దుష్ప్రభావాలను వివరించాలి. శారీరక శ్రమ, క్రీడలు, పోషకాహారం, పరిశుభ్రమైన జీవనశైలిపై చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించాలి.

### అపోహలకు దూరంగా.. వైద్యులపై నమ్మకం

క్యాన్సర్ గురించి సోషల్ మీడియాలో అనేక రకాల అపోహలు, నిర్ధారణ లేని చికిత్సా పద్ధతుల ప్రచారం కనిపిస్తుంది. "ఈ ఒక్క పదార్థం తింటే క్యాన్సర్ పూర్తిగా నయం అవుతుంది", "కీమోథెరపీ అవసరం లేదు" వంటి నిర్ధారణ లేని ప్రచారాలను నమ్మి వైద్య చికిత్సను ఆలస్యం చేయడం ప్రమాదకరం.క్యాన్సర్ నిర్ధారణ అయితే





దాని రకం, దశ, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్సా విధానాన్ని వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, లక్షిత చికిత్స, ఇమ్యూనోథెరపీ వంటి పలు చికిత్సా విధానాలు పరిస్థితిని బట్టి ఉపయోగించబడతాయి.క్యాన్సర్ వచ్చిన వారిని దూరం చేయొద్దు క్యాన్సర్ అంటువ్యాధి కాదు. క్యాన్సర్ బాధితులను సామాజికంగా దూరం చేయడం, వివక్ష చూపడం వారికి మరింత మానసిక వేదన కలిగిస్తుంది. చికిత్స సమయంలో కుటుంబ సభ్యుల మద్దతు, ధైర్యం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం.క్యాన్సర్ బాధితుడిని చూసి జాలి చూపడం మాత్రమే కాదు.. "మీరు ఒంటరిగా లేరు.. మేమున్నాం" అనే భరోసా ఇవ్వడం కూడా సమాజ బాధ్యత.ఈ రోజు తీసుకునే నిర్ణయం.. రేపటి ఆరోగ్యానికి బాటక్యాన్సర్ విషయంలో మన చేతుల్లో ఉన్నవి చిన్నచిన్న నిర్ణయాలే. పొగాకు మానేయడం.. మద్యపానానికి దూరంగా ఉండడం.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం.. శారీరకంగా చురుకుగా ఉండడం.. శరీరంలో వచ్చే మార్పులను గమనించడం.. అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం.. వయస్సు, ప్రమాద కారకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ చేయించుకోవడం.ఇవి ఒక్కొక్కటి చిన్న అడుగుల్లా కనిపించినా.. ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో విలువైనవి.భయం కాదు.. ముందడుగు కావాలిక్యాన్సర్ గురించి మాట్లాడకుండా దాచిపెట్టడం సమస్యను పరిష్కరించదు. అవగాహన పెంచితేనే భయం తగ్గుతుంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రమాదాన్ని తగ్గించగలం. లక్షణాలను తొందరగా గుర్తిస్తేనే చికిత్సకు అవకాశం మెరుగవుతుంది.క్యాన్సర్‌ను పూర్తిగా మన నియంత్రణలోకి తీసుకురావడం సాధ్యం కాకపోయినా.. దాని ప్రమాదాన్ని తగ్గించుకోవడం, అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకపోవడం, అవసరమైన స్క్రీనింగ్ చేయించుకోవడం, వ్యాధి నిర్ధారణ అయితే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది.

# ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

## - నల్లగొండ, యాదాద్రి జిల్లాల నుంచి 100 మందికి అవకాశం..

## - అక్టోబర్ 6 నుంచి 8 వరకు దరఖాస్తుల స్వీకరణ..

## - ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణకు డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక..

## - షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. శశికళ.

**నల్లగొండ అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి):**

సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత వసతి శిక్షణ అందించనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. శశికళ తెలిపారు. నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన 100 మంది అభ్యర్థులను ఈ శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నల్లగొండ గాయత్రినగర్ కాలనీలోని శ్రీ సాయి భారతి డిగ్రీ కళాశాల రెండో అంతస్తులో ఉన్న తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.అభ్యర్థుల ఎంపిక డిగ్రీ మార్కుల మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి అక్టోబర్ 12 నుంచి డిసెంబర్ 20 వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దరఖాస్తుతో పాటు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బదిలీ ధ్రువపత్రం, కులం, ఆదాయం, నివాస ధ్రువపత్రాలతో పాటు పాస్పోర్టు సైజు ఫోటోలు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8465035932, 9603167257, 9010895239 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# కొత్తలూరు అభివృద్ధికి పెద్దపీట

## - ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

**పెద్దవూర అక్టోబర్5(ప్రజా జ్యోతి)**



మండలంలోని కొత్తలూరు గ్రామపంచాయతీలో మహిళా స్వయం సహాయక సంఘ భవనం మరియు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తలూరు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు,కొత్తలూరు గ్రామానికి ప్రతిపాదించిన అభివృద్ధి పనులు,రూ.8 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు,రూ.120 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ,రూ.50 లక్షలతో 33/11 కేవీ సబ్‌స్టేషన్,మహిళా స్వయం సహాయక సంఘ భవనం నూతన గ్రామపంచాయతీ భవనంఅలాగే కొత్తలూరు గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు,గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇళ్లపై నుంచి 11 కేవీ విద్యుత్ లైన్ వెళ్తోందని స్థానికులు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 11 కేవీ విద్యుత్ లైన్‌ను షిఫ్టింగ్ చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రావులపాటి రాంబాబు, ఉప సర్పంచ్ సిద్దు, గ్రామ ప్రజలు,ముఖ్య నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ..

## - ఎంపీడీవో సునీత..

**నూతనకల్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ఎల్ 2 లిస్టులో ఉన్న 113 పేర్లకుగానూ గెజిటెడ్ అధికారుల తనిఖీలో 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వారికి లేఅవుట్ మ్యాప్ ప్రకారం నెంబర్లను ఇచ్చి ఇండ్లను పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి సునీత సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎండి జబ్బార్,మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ హరి సింగ్, పంచాయతీ కార్యదర్శి గంగరాజు,హౌసింగ్ ఏఈ సాయి సింహ, ఎస్ హెచ్ ఓ నాగరాజు,ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు ఏఐ, సోషల్ మీడియాపై శిక్షణ..

## - ఈ నెల 12న నాగార్జునసాగర్‌లో వర్క్‌షాప్, 8లోగా పేర్లు నమోదు చేసుకోవాలి..

## - మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు

**నల్గొండ అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి):**

నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాల వర్కింగ్ జర్నలిస్టుల కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ), సోషల్ మీడియాపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 12న నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు.ఏఐ, సోషల్ మీడియా రంగాల్లో నిష్ణాతులైన నిపుణులు వర్క్‌షాప్‌కు హాజరై జర్నలిస్టులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాల జర్నలిస్టులు ఈ నెల 8లోగా నల్గొండ కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సహాయ సంచాలకుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.వర్క్‌షాప్‌లో 75 మందికి మించకుండా శిక్షణ ఇవ్వనున్నట్లు, నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు.

# దళితుల హక్కులకై పోరాడాలి

**నూతనకల్.. అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**

ఈనెల 6న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఎంఎస్ఎఫ్ మాదిగ విద్యార్థి ప్రతినిధుల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి వీరబాబు పిలుపునిచ్చారు.. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బత్తుల సురేష్, గంట రామకృష్ణ, గంట రవిశంకర్, మిరియాల చిరంజీవి, సతీష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..



# వృద్ధురాలిపై లైంగిక దాడి

**చింతలపాలెం, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండలంలోని మెటల్ పౌడర్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో ఓ వృద్ధురాలిపై గుర్తుతెలియని వ్యక్తి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 60 ఏళ్ల వయస్సున్న, మతిస్థిమితం సరిగా లేని మహిళపై అక్టోబర్ 4న రాత్రి 8 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి మద్యం మత్తులో లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపారు. బాధితురాలు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న లారీ డ్రైవర్లు, కార్మికులు అక్కడికి చేరుకుని ఆమెను రక్షించినట్లు సమాచారం. వారిని గమనించిన నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మెటల్ పౌడర్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో సివిల్ పనులు నిర్వహిస్తున్న లోటస్ కాంట్రాక్టుకు చెందిన కొందరు కార్మికుల ప్రమేయం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ పలువురు మెప్కో పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. నిందితుడిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చింతలపాలెం మండల నిరుద్యోగ సంఘం యువత పోలీసులను కోరింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి..

## - ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు...- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం..





**నల్లగొండ, అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి):**

అన్ని స్థాయిల్లో ప్రజావాణి ఫిర్యాదుల పెండెన్సీని తగ్గించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మండల, డివిజన్ స్థాయిల్లో స్థానిక సంస్థలు, రెవెన్యూ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా పెండింగ్‌లో ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్వో దశరథ్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు.హాస్టళ్ల తనిఖీల నివేదికలు సమర్పించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 11 అంశాలపై సాధించిన లక్ష్యాల నివేదికను ఈనెల 6లోగా అందిం చాలని సూచించారు. దిశ సమా వేశానికి అవసరమైన నివేదికలు సమర్పించడంతోపాటు సీఎం కార్యాలయం, ప్రజాప్రతి నిధులు, వీఐపీలు, సీఎస్, ప్రజావాణి తదితర మార్గాల్లో వచ్చిన సూచనలు, ఫిర్యా దులపై తీసుకున్న చర్యలను రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి చర్యల వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈనెల 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం అవగాహన వారోత్సవాల సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అప్పీళ్ల వివరాలను సమర్పించి, దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. పత్తి, ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేసి అప్రమత్తంగా ఉండాలని, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా కొత్త బోర్లకు అనుమతులు ఇవ్వవద్దన్నారు. చేయూత పింఛన్ దరఖాస్తులను ఈనెల 8లోగా పరిశీలించి పంపాలని సూచించారు.అనంతరం సమాచార హక్కు చట్టంపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 55, ఇతర శాఖలకు 86 కలిపి మొత్తం 141 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, డీఆర్వో దశరథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు..

## - నిష్పక్షపాతంగా...పారదర్శకంగా పనిచేయాలి..

## - రాత్రి గస్తీ తనిఖీలు ముమ్మరం చేయాలి...- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి):**



పోలీస్ విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా ప్రతి అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు.సోమవారం పోలీస్ అధి కారులు, ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, గ్రామస్థాయి పోలీసింగ్ తదితర అంశాలపై ఎస్పీ సమీక్షించారు. పోలీస్ శాఖలో అవినీతికి ఏమాత్రం తావులేదని, వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, కేసుల దర్యాప్తులో డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదులు వస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.రాత్రి గస్తీని మరింత ముమ్మరం చేసి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెట్టాలని, గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ అధికారుల ద్వారా ముందస్తు సమాచారాన్ని సేకరించి నేరాలను అరికట్టాలని ఆదేశించారు. రాజకీయ, వ్యక్తిగత ప్రభావాలకు తావులేకుండా అందరికీ చట్టప్రకారం సమాన న్యాయం జరిగేలా వ్యవహరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం, క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పోలీసింగ్ అందించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు.

# ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన..

## - బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి..- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి):**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన 53 మంది బాధితుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని వివరాలు తెలుసుకున్నారు.భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను బాధితులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరంగా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలు నమ్మకంతో పోలీసులను ఆశ్రయిస్తున్నందున వారి సమస్యలను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.